# ప్రతి దానికి ఒక తొలిసారి

## చదువుటకు నియమించినవి #4

**III. యేసు సువార్త ఆరంభము (కొనసాగింది).**

D. (యూదయలో) క్రీస్తు తొలి శిష్యులు (యోహాను 1:35-51).

E. (గలిలయలోని కానాలో) యేసు మొదటి అద్భుతం (యోహాను 2:1-11).

F. (గలిలయలో) యేసు తొలి నివాసం కపెర్నహూములో (యోహాను 2:12).

**IV. యేసు పరిచర్యలో మొదటి పస్కా నుండి రెండవ దానికి.**[1]

A. యేసు పరిచర్యలో తొలి పస్కా.

1. దేవాలయాన్ని శుద్ధీకరించడం (యోహాను 2:13-25).
2. నీకొదేముకు ఉపదేశించడం (యోహాను 3:1-21).

B. యూదయలో పరిచర్య (యోహాను యింకను సాక్ష్యమివ్వడం) (యోహాను 3:22-36).

## పరిచయం

ప్రతిదానికి తొలిసారి అనేది ఒకటి ఉంటుంది అని చెప్పబడింది. మన గత పాఠంలో, యేసు బహిరంగ పరిచర్యలో పలు "తొలుతలను" చూచాం, కాని ప్రస్తుతపు పాఠం వాటితో నింపబడియుంది.

క్రీస్తు పరిచర్య యొక్క ఆరంభదినాలు "అస్పష్టమైన కాలము" అని పిలువబడింది. గలిలయలో ఆయన విజయం సాధించిన కాలంపై సినాప్టిక్ సువార్త లేఖకులు తమ రిపోర్టును ఆరంభించి ఆ తరువాత కాలంపై దృష్టి నిలిపారు. ఆరంభ కాలం, తక్కువ విచిత్రమైన కాలాన్ని గూర్చి మనం తెలిసికోవాలని యోహాను కోరినట్టున్నాడు.

## తొలి శిష్యులు (యోహాను 1:35-51)

"సమీపమైయున్నది" అనే పాఠంలో – "ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల" (29 వ.) అని యేసును గూర్చి బాప్తిస్మమిచ్చు యోహాను సాక్ష్యంతో ముగించాం. మరునాడు యోహాను తన శిష్యులిద్దరితో నిలిచియున్నాడు. వారిలో ఒకడు సీమోను పేతురు సహోదరుడైన అంద్రెయ (40 వ.). రెండవవాడు ఈ రచన వ్రాసిన యోహానైయుండవచ్చు.[2] ఏదో ఒక కారణాన్ని బట్టి యోహాను తన పేరు చెప్పుకొనడానికి వెనుకాడుతున్నాడు[3]

ప్రభువు ఆ సమీపంగా నడచిపోతున్నాడు, అప్పుడు స్నానికుడైన (బాప్తిస్మమిచ్చు)

యోహాను "ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల" అని మరల అన్నాడు (36 వ.). అతని యిద్దరు శిష్యులు యేసును వెంబడించి, ఆ దినం వారాయనతో గడిపారు (37–39 వచనాలు). వాక్యభాగం సమయాన్ని సూచిస్తుంది: "అప్పుడు పగలు రమారమి నాలుగు గంటల వేళ" (39 వ.). ఒక వేళ యోహాను యూదుల కాలమానాన్ని ఉపయోగించి యున్నట్టయితే, అది సాయంత్రం 4 గంటల వేళ అయ్యుంటుంది.[4] ఒక వేళ అతడు రోమీయుల కాల మానమే ఉపయోగించియుంటే, అది ఉదయం 10 గంటలౌతుంది.[5] పేరు చెప్పబడని శిష్యుడు యోహానే ఊహించుదాం. ఆ సందర్భం ఎంత మరువరానిదంటే, సరిగ్గా ఆ సమయం ఎంతో కూడ అతడు బహు జాగ్రత్తగా గుర్తు పెట్టుకున్నాడు.

యేసుతో కొన్ని గంటలు గడిపిన పిదప, అంద్రెయ తన సహోదరుడైన పేతురును కలిసికొని అతనిని ప్రభువునొద్దకు తోడుకొని వచ్చాడు (40–42 వచ.). అంద్రెయ చతురత ఏమంటే – యితరులను క్రీస్తు వద్దకు తెచ్చుట (యోహాను 6:8, 9; 12:20–22లను చూడు). అంద్రెయ సీమోనుతో పలికిన పలుకులు గమనార్హములు: "మేము మెస్సీయను కనుగొంటిమి" (1:41). ఆయన ఎవరైయున్నది యేసు యొక్క తొలి శిష్యులు గుర్తించారు (45, 49 వచనాలను కూడా చూడు).[6]

సీమోను ప్రభువును కలిసికొన్నప్పుడు, అతడు "కేఫా" లేక "పేతురు" అని పిలువబడుదువని ప్రభువు అతనితో తెలుపుతాడు. మొదటి పదం అరామి భాషది, రెండవది గ్రీకు నుండి వచ్చింది. రెండింటికిని, "రాయి" అని అర్థం.[7] మనలో దాగియున్న సామర్థ్యాన్ని ఆయన ఎలా చూడగలడో, అలాగే ఆ మనిషిలో ఏవి సాధ్యామౌతాయో ఆయన వాటిని గూర్చి తెలిపాడు.

మరునాడు, ఆయన గలిలయ తిరిగి వచ్చుటకు సిద్ధపడగా, ఆయన ఫిలిప్పును పిలిచాడు. ఫిలిప్పు కూడా బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుడై యుండవచ్చు. అప్పుడైనా యిప్పుడైనా తన శిష్యులుగా ఉండడానికి ప్రభువు యిచ్చే పిలుపు – "నన్ను వెంబ డించుడి" అనేదే (43 వ.). నతనియేలను పేరుగల స్నేహితుని ఫిలిప్పు కనుగొని అతనిని ప్రభువు వద్దకు తోడుకొని వస్తాడు (45, 46 వచనాలు).

అతని జీవితము, అతని శీలాన్ని గూర్చిన వివరాలను బయలుపరచి, క్రీస్తు నతనియేలును ఆశ్చర్యపరచాడు (47–49 వచనాలు). "వీటికంటెను గొప్పవాటిని చూతువు" అని ప్రభువు అతనితో అన్నాడు (50 వ.).[8] నతనియేలు ఎవరో మనకు నిశ్చయముగా తెలియదు. బర్తలోమయి అనే వాడు యితడేయని తలంచబడుతుంది. ఆయన అపొస్తలులలో అతడు ఒకడైయుండబోతాడు.[9]

ఈ విధంగా యేసు తన శిష్యుల చిన్న తొలి బృందాన్ని ఏర్పరచుకున్నాడు (2:2).[10] "శిష్యుడు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "నేర్చుకొనువాడు" అని ప్రాథమిక భావం. ఒకని వద్దనుండి నేర్చుకొనడానికి అతనిని వెంబడించు వాడు. మన మందరం ఆయన శిష్యులం కావాలని యేసు కోరుతున్నాడు.[11]

## తొలి సూచక క్రియ (యోహాను 2:1-11)

యేసును ఆయన శిష్యులును ఉత్తరమున నున్న గలిలయకు బయలుదేరారు. మూడవ దినమున, గలిలయలోని కానాకు చేరుకున్నారు. నజరేతుకు అది అంత దూరమైనది కాదు.[12] అది నతనియేలు స్వగ్రామం (యోహాను 21:2). వారు ఒక వివాహానికి వచ్చారు (2:1, 2). తాను రక్షింప వచ్చిన వారి జీవితాలతో ఆయన సంబంధం కలిగియున్నాడు.

యేసు తల్లియైన మరియ కూడా అక్కడ ఉంది (1 వ.). పెండ్లి విందులో ఆమె సహాయం చేసినట్టు తరువాత సంఘటనలు చెప్తాయి (3, 5 వచనాలు). వారి బంధువుకో స్నేహితునికో జరుగుతున్న వివాహం అది.

ఆ వివాహోత్సవం నడుమన, అలసట తీర్చు ఆహారపానీయం అయిపోయింది. ఎదురు చూచిన వారికంటె ఎక్కువ మంది వచ్చారేమో. ఏమైనాసరే, యిబ్బంది కలిగించెడి పరిస్థితి ఏర్పడింది. మరియ తన కుమారుని వద్దకు వచ్చి "వారికి ద్రాక్షారసము అయిపోయిందని" చెప్పింది. (3 వ.). ఆయన ఏమి చేయాలని ఆమె ఎదురుచూచిందో మనకు తెలియదు; ఎందుకంటే, అంతకు ముందు ఆయన ఏ అద్భుతం చేసినట్టు కన్పించదు (11 వ.). ఏదియెలాగున్నా, పలు సంవత్సరాలుగా ఆమె ఆయన మీద ఆధారపడినట్టుంది.[13] ఆయన ఏదో ఒకటి చేయగలడన్న ఆలోచన ఆమెకు ఉన్నట్టుంది.

ప్రభువు జవాబు గణ్యమైనదై యుంది. "– అమ్మా, నాతో నీకేమి (పని)? నా సమయమింకను రాలేదనెను"[14] (4 వ.). [పదం మర్యాదగా ఉపయోగించబడింది[15] (యోహాను 19:26లో చూడు)]. అయినా, క్రీస్తు మాటలు శాంతమైన మందలింపుగా ఉన్నాయి. "యేసు ఆమె కుమారుడైనా, ఆ గుర్తింపు ఆమెకు 'చెందదు' అని చూపడానికి యివ్వబడిన మూడు మందలింపులలో యిది ఒకటి" అని ఎర్నెస్ట్ హాసర్ వ్రాశాడు. "భూ సంబంధమైన ఆయన బంధాలు యిక్కడ నుండి విడిపోతాయని" ప్రకటన జారీ చేయడానికి క్రీస్తు ప్రతిపాదన యిక్కడ యివ్వబడినట్టు అతడన్నాడు.[16]

మరియ నిరుత్సాహ పడలేదు. ఆమె పరిచారకులను చూచి – "ఆయన మితో చెప్పునది చేయుడనెను" (5 వ.) – ఎవరికైనను అది మంచి సలహాయే! ఆయనకున్న అద్భుత శక్తి సత్క్రియ చేయడం లేక మేలు చేయడమనే ఉద్దేశానికి వ్యతిరేకమయ్యింది కాదని యేసు తలంచినట్టున్నాడు. తన "గడియ" (ఆయన మరణ సమయం) యింకను రాలేదని ఆయన అన్నాడు. పరిచారకులు ఎరిగే వరకు వేచియున్నాడు. అప్పుడు బాగుగా ఎరుగబడిన నీటిని ద్రాక్షారసముగా చేసిన సూచక క్రియ చేశాడు (6–10 వచనాలు).

మద్యపానాన్ని యేసు ప్రోత్సహించినట్టు ఈ సంఘటన సూచించడం లేదా అనే వ్యతిరేకత లేచింది. 10వ వచనంలోని "ద్రాక్షారసము" అని దాఖలు చేయబడిన దానిని నొక్కి పలికారు. మరోవైపు, యేసు 120 నుండి 180 గాలన్ల ద్రాక్షారసం చేశాడు.[17] ఆ ద్రాక్షారసంలో మద్యపు కంటెంట్ చెప్పుకో దగినట్టు ఉంటే,[18] ఆయన త్రాగుబోతు తనం ప్రోత్సహించినట్టు ఉండేదే – బైబిలు అంతటిలో ఆలాటిది ఖండింపబడింది (సామె. 20:1; గలతీ 5:21). ఈ ప్రశ్నను తీర్చే లేఖన భాగం యిది కాదు.[19] ద్రాక్షారసము అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము (oinos) పాత నిబంధనలో (3, 5 వచనాలు).

సాధారణంగా వినియోగింపబడేది[20] పండ్లలో ద్రాక్షారసము యింకను ఉన్న దాన్ని సూచిస్తుంది (యెషయా 65:8).

ఆలాటి వివాదము ఈ లేఖన భాగంలోని ముఖ్యాంశమును పోగొడుతుంది: మరుగు పడిన మార్మూల గ్రామంలో యేసు ఆత్మ సంబంధమైన తన కండరాలను సడలింప జేయనారంభించాడు ఆయన తన తొలి సూచక క్రియను జరిగించాడు!

అసాధారణమైన ఏ కార్యమునకైనా "అద్భుతము" అనే పదాన్ని నేడు మనం ఉపయోగిస్తూ ఉంటాం. మానవాతీతమైన కార్యాన్ని సూచించడానికి బైబిలు ఈ పదాన్ని ఉపయోగిస్తుంది. తన ముప్పది ఏండ్ల కాలాలలో యేసు తప్పక అసాధారణమైన కార్యం చేసి ఉంటాడు. కాని తన మానవాతీత శక్తిని తొలిసారిగా ఉపయోగించింది యిదే. మనం ప్రకృతి సంబంధమైన లోకంలో జీవిస్తున్నందువలన, మానవాతీతమైన దానిని వివరించడం మనకు మించినదైయుంటుంది. ఈ అంశం మీద బైబిలు చేప్పేదాన్ని విశ్వాసంతో మనం అంగీకరిస్తాం.

ఈ విషయ ప్రాధాన్యతను యోహాను విస్మరించలేదు. అద్భుతానికి తన ప్రియమైన పదం "సూచక క్రియ"[21] (11ఎ వ.). ఆయన నిజముగా దేవుని వద్దనుండి వచ్చినవాడనుటకు అది సూచనయైయుంది! క్రీస్తు "తన మహిమను బయలుపరచెను" అని యోహాను గుర్తించాడు (11ఎ వ.). ఆయన చేయనైయున్న మహత్కార్యములకు యిది కేవలం తొలి రుచి మాత్రమే. పైగా ఈ తొలి సూచక క్రియకు ప్రతిఫలముగా, "ఆయన శిష్యులు ఆయనయందు విశ్వాసముంచిరి" (11బి వ.). యేసు మెస్సీయా అనే వారి విశ్వాసము లోతుగా నాటుకొంటుంది!

## కపెర్నహూములో తన తొలి నివాసము (యోహాను 2:12)

కానా నుండి, ఉత్తరంగాను తూర్పు దిశగాను యేసు ప్రయాణం చేశాడు.[22] "అటు తరువాత, ఆయనయు ఆయన తల్లియు ఆయన సహోదరులును ఆయన శిష్యులును కపెర్నహూము వెళ్లి అక్కడ కొన్ని దినములుండిరి" (12 వ.). గలిలయ సముద్ర తీరములో కపెర్నహూము వర్తక కేంద్రమైన పట్టణం. పేతురు అంద్రెయుల పట్టణమైన బెత్సయిదాకు అది ఎక్కువ దూరంలో లేదు. (యోహాను 1:44).[23] తూర్పు పడమరల రహదారికి అది అంత దూరమైనది కాదు. తరువాత క్రీస్తు ప్రభువు పనికి అది కేంద్ర స్థానంగా నిలిచింది (మత్తయి 4:13).

## తొలి పస్కా (యోహాను 2:13-25)

పస్కాపండుగకు హాజరు కాగోరి యేసు కపెర్నహూమును సందర్శించడం త్వరగా ముగించాడు.[24] తన పన్నెండేండ్ల ప్రాయం నుండి యేసు క్రమముగా ఈ పండుగకు హాజరౌతూ వచ్చియున్నాడని మనం నమ్మవచ్చు (లూకా 2:41, 42), కాని ఆయన బహిరంగ పరిచర్యకు యిదే తొలి పస్కా.[25] ఆయన పరిచర్య ఆరంభించినది మొదలు యిదియే తన తొలి ప్రదర్శనం. అది ఆయన దేవాలయాన్ని శుద్ధీకరించడంతో ఉద్రేకము

కలిగించేలా ఆరంభమయ్యింది! [26]

యూదుల ప్రధాన పండుగల నిమిత్తం లోకపు నలుమూలల నుండి యూదులు తరలివచ్చుటతో దేవాలయము వద్ద వర్తక కార్యకలాపాలు ఏర్పడ్డాయి (అపో. 2:5, 9–11ఎ చూడు). ప్రతి యూదుడు సంవత్సరపు పన్నుగా అరషెకెలు[27] కట్టవలసినదిగా నియమింపబడింది. ఇతర దేశపు డబ్బుతో ఈ సుంకం కట్టడానికి దేవాలయపు అధికారులు ఒప్పుకోరు. గనుక రూకలు మార్చువారు తయారయ్యారు. ప్రతి యూదుడు పండుగ దినాన[28] ఏదో ఒక విధమైన జంతుబలి అర్పించవలసినవాడై ఉన్నాడు. ఇతర దేశాలనుండి వచ్చేవారు. తమతో జంతువులను తీసికొని వచ్చే అవకాశం ఉండదు. వారు యిక్కడికి వచ్చిన తరువాతనే వాటిని కొనవలసియుంటుంది. ఆ విధంగా దేవాలయంలో జంతువులను అమ్మే పద్ధతి మొదలయ్యింది. ఈ కార్యకలాపాలన్నీ అన్యజనుల ప్రాంగణములో[29] చోటు చేసికొన్నట్టున్నాయి. ప్రపంచ యాత్రికులకు సేవ చేయాలనే ఉద్దేశంతో అవి ప్రారంభమైనట్టున్నాయి. కాని కాలక్రమంలో యాజకుల ఆధీనంలో ధనార్జన పద్ధతిగా హీన దశకు చేరుకుంది.

దేవుని యింటిని గూర్చియు, దేవుని చిత్తమునుగూర్చి క్రీస్తు తొలి బహిరంగ కార్యమునకు సంబంధించిన ప్రతిపాదన చేయబడింది. ఆ వ్యాపారులతో ఆయన యిలా అన్నాడు: "నా తండ్రి యిల్లు వ్యాపారపు యిల్లుగా చేయకుడి" (నా తండ్రి యిల్లు వ్యాపారపు యిల్లుగా చేయ మానుడి) (16బి వ.). తరువాత, యిలాటి మరొక సందర్భంలో, "–నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను" (మత్తయి 21:13).

దేవుని ముద్ర వేయబడిన తన అధికారాన్ని గూర్చియు ప్రభువు తన తొలి బహిరంగ ప్రతిపాదనలో చేశాడు (మత్తయి 3:17; మత్తయి 7:29 చూడు). కలత చెందిన దేవాలయపు అధికారులు, ఆయన అధికారాన్ని ప్రశ్నించారు: " '– నీవు ఈ కార్యములను జరిగించుటకు నీకు ఏ హక్కు ఉంది? అని యూదుల నాయకులు అడిగారు.' 'ఈ అధికారం నీకు దేవుని వలన కలిగినదనే రుజువుగా మాకు ఒక అద్భుతమైన సూచక క్రియను చూపుము అని అడిగారు.' " (New Living Translationలో యోహాను 2:18 యిలా ఉంది.)

చూచి నమ్మే వారికొరకు, యేసు అనేకమైన సూచక క్రియలు తన పరిచర్యలో కనుపరచాడు. (23 వ. చూడు). అయితే వాటన్నిటిలో అతి ప్రాముఖ్యమైనది ఆయన పునరుత్థానమే (రోమా 1:4). అందునుబట్టి ఆయన యిలా అన్నాడు: "–ఈ దేవాలయమును పడగొట్టుడి,[30] మూడు దినములలో దాని లేపుదును" (యోహాను 2:19). "ఆయన తన శరీరమును దేవాలయమును గూర్చి యీ మాట చెప్పెను" (21 వ.). అయితే ఆయన శత్రువులు దానిని అపార్థం చేసికొన్నారు (20 వ.[31]), తమ్మును ఆవరించియున్న పాలరాయి బంగారముతో కట్టబడిన భౌతిక కట్టడమని వారు తలంచారు.[32]

క్రీస్తు యెరూషలేములో ఉన్నప్పుడు, ఆయన తన తొలి బహిరంగపు అద్భుతాలను చేశాడు (23 వ.). ఆ అద్భుతాలెలాటివో మనకు చెప్పలేదు, అందులో రోగులను

స్వస్థపరచడం కూడా చేరియుండవచ్చు (మత్తయి 4:23).[33] విశ్వాసుల సంఖ్య అధిక మవ్వనారంభించింది (యోహాను 2:23). అయితే వారి విశ్వాసము సున్నితంగా ఉన్నట్టు ప్రభువు ఎరుగు (24, 25 వచనాలు). "మానవ స్వభావము ఎంతగా మారగలదో ఎవరును చెప్పనవసరం లేదని" The Living Bible పరి భాషలో చెప్పుతుంది.

## విస్తరించి చేసిన తొలి సంభాషణ (యోహాను 3:1-21)

యేసు యెరూషలేములో ఉన్నప్పుడు, రాత్రివేళ "యూదుల అధికారియైన"[34] నీకొదేమను మనుష్యుడు యేసును చూడ వచ్చాడు (1, 2 వచనాలు). నీకొదేము రాత్రివేళ రావడంలో కొంత ప్రాధాన్యత ఉండవచ్చు (యోహాను 19:39); ఒకవేళ అతడు జంకుతో ఈ పని చేసి ఉండవచ్చునేమో. [35] యేసు చేసిన అద్భుతాలవలన ఒప్పింపబడిన వారిలో అతడు ఒకడై యుండవచ్చు (2:23). "బోధకుడా,[36] నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడు తనకు తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను" (3:2).

మానవ ఆలోచనలు ఎరుగగలిగిన యేసు (2:24, 25), నీకొదేము ఎందుకు వచ్చాడో ఎరుగు. మెస్సీయా రాజ్యాన్ని గూర్చి యూదుల నాయకునికి ప్రశ్నలున్నట్టు కన్పిస్తాయి. అంతేగాక, రాజ్యమును గూర్చి యూదులలోనున్న సామాన్య అపార్థం అతనిలో కూడా ఉంది. అందువలన, "ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా[37] చెప్పుచున్నాననెను" (3:3).

క్రొత్తగా జన్మించడమనే అలంకారం క్రీస్తు శిష్యుడుగా ఉండగోరే ఎవనియందైనా ఉద్రేకాన్ని కలిగించే మార్పు కావాలని వ్యక్తపరచుతోంది. ఏదియెలాగున్నా శిష్యులుగా ఉండగోరువారికి షరత్తులు విధించేది ప్రభువుయొక్క ఉద్దేశం కాదు.[38] సంఘం ఆరంభించిన తరువాత, క్రైస్తవుడు కావాలంటే "క్రొత్తగా జన్మించాలని ఎవడును చెప్పినట్టు లేదు. దానికి బదులుగా, యథార్థ సందేశాన్ని కోరేవారు, విశ్వసించి, మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందాలని చెప్పబడ్డారు (అపొ. 2:37, 38; 22:16).[39]

అయితే యిక్కడ యేసు యొక్క ఉద్దేశం మెస్సీయా రాజ్యాన్ని గూర్చి నొక్కి చెప్పడం (ఇశ్రాయేలు రాజ్యమున్నట్టుగా) భూ సంబంధమైన జన్మవలన భూ సంబంధమైన రాజ్యములో ప్రవేశించడం కాదు. కాని పరలోక రాజ్యములో అది పరలోక సంబంధమైన జన్మవలన (6బి వ.) ప్రవేశించుటయైయుంది (లేక శీలమును మార్చుకొనుటయై ఉంది). మానవ సైన్యాలు నడిపించడంలో గుర్తింపబడేది కాదు, గాని దేవుని ఆత్మ పనివలన జరిగేదైయుంది (6–8 వచనాలు[40]). ఈ భావనలు నీకొదేముకు క్రొత్తగా ఉండి, వాటిని గ్రహించడం అతనికి కష్టంగా ఉంది (4, 10 వచనాలు).

ప్రభువు ప్రాథమిక వర్తమానం, యోహాను రచనకు సహజమై ఉన్నట్టు, వివరణతో కూడినదై యుంది. యోహాను రచన ఈ ప్రత్యేకతకు గుర్తింపు పొందింది. అది నీకొదేముతో ప్రభువు కొనసాగించిన చర్చలోని మాటలో, లేక దైవ ప్రేరేపితమగు యోహాను పలుకో మనకు తెలియదు.[41] ఎటు చూచినా, ఆలోచనను రేకెత్తించే సత్యముతో కూడిన ధనాన్ని

అది కలిగియుంది – (సిలువపై) ప్రభువు పైకెత్తబడతాడనేది కూడా అందులో చేర్చబడింది (14 వ.). యేసే క్రీస్తు (మెస్సీయ) అయ్యున్నాడని నమ్మడం కూడా అవసరమైయుంది. (15, 16, 18 వచనాలు).

ఈ సంభాషణలో బహుగా ఎరుగబడిన లేఖనం చేర్చబడియుంది: అది బైబిలులోని బంగారు భాగం: యోహాను 3:16. రక్షింపబడడానికి కావలసినదంతా (కొందరు చెప్పుకొంటున్నట్టు) అందులో లేదు. కాని మన పట్ల దేవుని ప్రేమను గూర్చిన రమ్యమైన శక్తివంతమైన ప్రతిపాదనయైయుంది.[42]

## యూదయలో తొలి పరిచర్య[43]

## (యోహాను 3:22-36)

యెరూషలేములో పండుగ అనంతరం, ప్రకటించుటకును, ఉపదేశించుటకును ప్రభువును ఆయన శిష్యులును యూదయ పల్లెసీమకు వెళ్లారు. ఈ పరిచర్య కాలము యొక్క అంచనా, మూడునుండి ఎనిమిది మాసాల మధ్య కాలం. ఈ కాలాన్ని గూర్చి రెండు సమాచారపు తునకలు మనకు యివ్వబడ్డాయి. మొదటిది, క్రీస్తు తన శిష్యులతో కాలం గడపడం; ఆయన వారికి ఉపదేశిస్తూ, వారు తన్ను ఎరుగునట్టు చేసికొనడం. రెండవది, ఆయనకు ముందుగా వచ్చినవాడు చేసినట్టు[44] ఆయన బాప్తిస్మం యివ్వడం (22 వ.).

యూదయలో క్రీస్తు యొక్క పరిచర్య, యోహాను శిష్యులు అతనికి పిర్యాదు చేసినట్టు, విజయవంతమయ్యిందనేది విదితమే: “యిదిగో, ఆయన బాప్తిస్మమిచ్చుచున్నాడు; అందరు ఆయన యొద్దకు వచ్చుచున్నారు ...” (26 వ.). తరువాత అధ్యాయం యిలా అంటుంది: “యోహాను కంటె యేసు ఎక్కువ మందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మ మిచ్చుచుండిరి” (4:1, 2).

ప్రభువు లక్ష్యసాఫల్యాన్ని యోహాను ఆహ్వానించాడు. అయితే అతనితో కూడ ఉన్న శిష్యులకు అది అంతగా నచ్చినట్టులేదు. వారు అసూయతో నింపబడినట్టున్నారు (26 వ.). సైన్యాధిపతుల మధ్య వెలసిన అసూయవలన యుద్ధాలు ఓటమి పాలయ్యాయి. ప్రభువు చేసే పని సఫలత పొందడానికి అసూయ అపాయకారి ఔతుంది.

యోహాను శిష్యుల యొక్క ఫిర్యాదువలన, యేసు ఎవరైయున్నది సాక్ష్యమిచ్చేలా (యోహాను) అతడు పురికొల్పబడ్డాడు (27–35 వచనాలు). యేసే మెస్సీయాగా నమ్ముట యొక్క ప్రాముఖ్యతను స్నానికుడు నొక్కి పలికాడు:[45] “కుమారునియందు విశ్వాసముంచు వాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడుగాని దేవుని ఉగ్రత వానిమీద, నిలిచియుండును” (36 వ.). విశ్వసించుట విధేయత చూపుట అనేవి విడదీయబడని భావములై, ఒకదానికి ఒకటి ప్రతిగా ఉపయోగించబడినవై ఉన్నట్టు గమనించాలి.[46] రక్షించు విశ్వాసము లోబడు విశ్వాసమై ఉంది (యాకోబు 2:20; రోమా 1:5; 16:26).

యోహాను తన పాత్రను తిరిగి నిర్వచించాడు ((28, 29 వచ. ). లేఖనాల్లో బహు గంభీరమైన భావాలను అతడు పలికాడు: “ఆయన హెచ్చవలసియున్నది, నేను

తగ్గవలసియున్నది.” (30 వ.). నీవు ఎవరివైనను సరే, నీవు క్రిందికి దిగి, మరియొకరు ఆ స్థానాన్ని అలంకరించేలా చేసే సమయం వస్తుంది. ఏ విధమైన విరోధబుద్ధి లేక, ఆనందంతో, “అతడు (లేక ఆమె) హెచ్చింపబడవలసి యున్నది, నేను తగ్గ వలసి యున్నది” అని అంగీకరించితే ఎంతటి కష్టస్వభావము తొలిగింపబడుతుందో!

## ముగింపు

“నేను దానిని ఎన్నడు చేయలేదు” అంటూ నూతన కార్యాలను ప్రయత్నించడానికి కొందరు యిష్టపడరు. అలాటి హేతువాదమే సరియైనదైతే, ఏ విషయంలో ప్రయత్నం జరుగదు. శిశువు నడకలో తన తొలి అడుగుగాని, తన మాటలలో తొలి పలుకుగాని జారదు. స్త్రీ పురుషులు నూతన నేర్పులను ఎన్నడే నేర్చుకోరు. తల్లిదండ్రులు శిశువులనే కలిగియుండరు. ప్రతి దానికి తొలుత అనేది తప్పక ఉండాలి. నూతన కార్యము మంచిది అవసరమైనదైయున్నప్పుడు, దాని చేయ ప్రయత్నించు. నిన్ను నీవే ఆశ్చర్యపరచుకో!

---

సూచనలు

[1]యోహాను 5:1లోని “పండుగను” ఈ పాఠం పస్కాగా ఊహిస్తుంది. [2]ఇది యోహానే అనడానికి పలుకారణాలున్నాయి: (1) ఇవ్వబడిన వివరాలు సాక్షివలననే వీలౌతాయి (2) తన పేరు దాచిపెట్టడం అనేది యోహానుకు వాడుక (3) ఇది యోహానే కాకుంటే, తాను పిలువబడిన దానికి అతడు ఏ వివరణ యివ్వలేదు. [3]ఏడు యితర సందర్భాలలో, అతడు తన పేరును దాచుకొన్నాడు (యోహాను 13:23; 19:26, 35; 20:2–8; 21:7, 20, 24). [4]యూదులు సూర్యోదయం నుండి అస్తమయం వరకు అస్తమయంనుండి ఉదయంవరకు, కాలాన్ని లెక్కించారు. [5]యెరూషలేము నాశనం చేయబడిన చాలా కాలానికి యిది వ్రాయబడినందున, తరువాత యోహాను రోమీయుల కాలాన్ని ఉపయోగించినందున, (యోహాను 20:19), ఉద్దేశింపబడినకాలం ఉదయం 10 గంటలు అని అనేకులు భావిస్తారు. [6]సూచింపబడిన వివరాలన్నిటిని వారు గ్రహించకపోయినా, ఆయన మెస్సీయను గూర్చిన పాత నిబంధన నెరవేర్పు అయ్యున్నాడని వారు ఎరిగారు [7]ఈ మాటలపై యింకా వివరణకు మత్తయి 16:18, 19 మీద చర్చను “క్రీస్తు జీవితం భాగం 3లో చూడు.” [8]ఆయన మరణము, సమాధి, పునరుత్థానములద్వారా, పరలోకము చేరడానికి క్రీస్తు దేవుని నిచ్చెనయై యున్నాడు ... [9]నతనియేలువలె అంత అధికంగా మెచ్చుకొనబడినవాడు ఎవడు లేడని J. W. McGarvey సూచించాడు (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914] 111. [10]ప్రత్యేకించి అయిదుగురు శిష్యులు యోహానులో పేర్కొనబడ్డారు 1:35–51: నలుగురి పేర్లు ఒకని పేరు చెప్పకుండ – ఇతడు ఈ రచన యొక్క లేఖకుడై యుండాలి.

[11]శిష్యులైయుండగోరే వారిని గూర్చి ప్రభువు తరచుగా, మాట్లాడారు (లూకా 14:26, 27, 33; యోహాను 15:8). సంఘారంభము తరువాత, సంఘ సభ్యులకు ఉపయోగింపబడిన సామాన్యమైన పదం “శిష్యులు” అనేది (అపొ. 6:1, 2, 7; 9:1). [12]కానా నజరేతుకు నాలుగు మైళ్ల దూరంలో ఉన్నట్టుంది. నజరేతుకు 10, 12 మైళ్లు దూరంలో ఉన్నట్టు కొందరు పండితులు తలంచుతారు. పటాన్ని చూడు. [13]18వ పుట్ నోట్స్ చూడు. [14]సిలువపై క్రీస్తు మరణాన్ని సూచించే, “నా గడియ” అనేది యోహానులో తరచుగా కన్పిస్తుంది. (2:4; 4:21, 23; 5:25, 28; 7:30; 8:20; 12:23, 27; 13:1లను చూడు). ఆ అద్భుతము తన శత్రువుల నిగాను పట్టివేస్తుందనీ, ఆయనకు తెలుసు. [15]నేను జీవించే ప్రాంతంలో ఒకని తల్లిని “స్త్రీ” అని సంబోధించడం అమర్యాదగా ఉంది. యిక్కడ తెలుగులో “అమ్మా” అని ఉంది. [16]Ernest O. Hauser, “క్రీస్తు తల్లియైన మరియ” *Reader's Digest* (December 1971): 171. [17]ఆచార సంబంధమైన ప్రక్షాళనలు కోసం ఆరు రాతిబానలు అక్కడున్నాయి (మార్కు 7:3) అవి అంచులమట్టుకు నింపబడ్డాయి. (యోహాను

2:7). (70నుండి 115 లీటర్లు ప్రతిబానలో [18]ఒక ద్రాక్షారసపు కుండను 6 నీళ్ల పాత్రలుగా నిలుపుతారు. [19]ఆ ద్రాక్షారసానికి మధ్యపు భాగముందో లేదోకాని 10వ వచనంలో తరచుగా కోట్‌చెసే మాటలు నిజమైనవి. [20]ఈ పదము సెప్టూజంటులో ఈ పదం కన్పిస్తుంది.

[21] ఈ సంచికలో "సమీపించి యున్నది" అనే పాఠం చూడు. [22]దేశ పటాన్ని చూడు. [23]తరువాత కాలంలో పేతురు, అంద్రెయలు కపెర్నహూమునకు వెళ్లియున్నట్టు కన్పిస్తుంది (మార్కు 1:21, 29). [24]పస్కాపండుగ ఐగుప్తులోని ఇశ్రాయేలీయులను – గడపకమ్ములకు ద్వారబంధాలకు పూయబడిన రక్తపు గురుతును చూచి సంహారకుడు దాటిపోవుటను సూచించును (నిర్గమ. 12:1–28). "యూదుల పండుగ" చార్టును చూడు. [25]యోహానులో ప్రస్తావింపబడిన "పస్కాపండుగల" ప్రాముఖ్యతను ఈ సంచికలో చూడు. [26]దీనిని ఆయన పరిచర్య యొక్క చివరివారంలో దేవాలయాన్ని శుద్ధీకరించడంగా భ్రమపడకూడదు (మత్తయి 21:12, 13). [27]మత్తయి 17:24–27 సుంకమును గూర్చినది. దీనిని యూదా మతనాయకులు నిర్గమ 30:13ను ఆధారం చేసికొన్నట్టున్నారు. [28]"యూదుల పండుగలు" అనే చార్టును చూడు. [29]దేవాలయానికి రెండు గ్రీకు పదాలున్నాయి: ఒకటి (naos) దేవాలయపు పవిత్ర భాగాన్ని సూచించునది. మరోకటి (hieron) అన్యజనుల ప్రాంగణంతోపాటు దేవాలయపు సమస్త భాగములను సూచిస్తుంది. దేవాలయం మీద ఏక్కువైన సమాచారానికి "కార్యగ్రంథం భాగం 1లో" చూడు. [30]దేవాలయము అని యిక్కడ తర్జుమా చేయబడిన గ్రీకు పదం (naos).

[31]నలభై ఆరు సంవత్సరాలను_సూచించే లెక్కకు "క్రీస్తు జన్మించినదెప్పుడు" అనే పాఠాన్ని చూడు. [32]ఆయన ప్రవచన రూపంగా చెప్పిన దానిని క్రీస్తు తీర్పు తీర్చబడే చోటుకు తీసికొని వచ్చారు (మార్కు 14:58). [33]ఈ సమయంలో యేసు దయ్యములను వెళ్లగొట్టిన రిఫరెన్స్ లేదు. దీనికి సంబంధించి దాఖలు చేయబడినది మార్కు 1:23–28; లూకా 4:33–37. ఆ సందర్భంలో ఆశ్చర్యపడడానికి దయ్యములను వెళ్లగొట్టుట క్రీస్తు యొక్క నూతన ప్రత్యక్షతయైయుంది. [34]నీకొదేము సన్‌హెడ్రిన్‌లోని సభ్యుడైయున్నట్టు తెలుస్తుంది (యోహాను 7:45–52 చూడు). [35]నీకొదేము ప్రభువుతో కలిసికొన్నది ఈ ఒక్కసారే అయ్యుండవచ్చు. [36]"రబ్బీ" అనేది ప్రభువునకు నీకొదెము ఉపయోగించిన గౌరవపదమైన బిరుదు. [37]"నిశ్చయముగా చెప్పుచున్నాను" – నేను చెప్పేది సత్యం అనే భావాన్ని యిస్తుంది. [38]"క్రొత్త జన్మ" క్రీస్తు మాటల్లో క్రైస్తవుడవ్వడం అనే షరత్తుల్లో గుప్తమైయున్నది. విశ్వాసము పలుసార్లు ప్రసాదించబడింది (15, 16 వచనాలు). నీటి మూలముగా జన్మించడం అనేది బాప్తిస్మమని ఎక్కువ మంది ఏకీభవిస్తారు (5 వ.). అయితే యేసు యొక్క ఎంఫసిస్ రాజ్యస్వభావం మీదగాని, ఈ షరత్తులమీద కాదు. [39]తరువాత పేతురు క్రైస్తవులకు తెలుపుతూ, వారు క్రొత్త నిబంధన ఆజ్ఞలకు లోబడినప్పుడు క్రొత్తగా జన్మించారని తెలిపాడు (1 పేతురు 1:22, 23 చూడు). [40]ఆత్మకు, గాలికి ఒకే గ్రీకు పదం. మనం గాలిని చూడలేం దాని శబ్దాన్ని వింటాం – దాని ఉనికి యొక్క ఫలితాన్ని తెలిసికొంటాం. ఆలాటిదే ఆత్మ కార్యం కూడా.

[41]వాటిని ప్రభువు మాటలుగా తీసికొనడమే సరియైన విధానం NASB అదే పనిచేస్తుంది. [42]"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" అనే ప్రసంగాన్ని క్రీస్తు జీవితం భాగం 2లో చూడు. [43]తన పరిచర్యలో, తరువాత యేసు యూదయలో దాదాపు మూడు నెలలు ఉపదేశిస్తాడు. [44]ఈ బాప్తిస్మము యోహాను బాప్తిస్మాన్ని కొనసాగించడం వంటిదే గనుక యిది కూడా సిద్ధపాటు బాప్తిస్మమే అయ్యుంటుంది. [45]నీకొదేముతో ప్రభువు చేసిన సంభాషణలో, మాట్లాడేవారి మాటలు ఎక్కడ అంతమై, సువార్తికుని మాటలు ఎక్కడ ఆరంభమౌతాయో తెలియకుంది. [46]KJVలో "విశ్వసించును" అనే పదం ఈ వచనంలో రెండు సార్లు కన్పిస్తుంది.